క్లుప్తంగా

నత్తారామేశ్వరంలో విద్యుత్ సమస్యలు



సబ్‌స్టేషన్‌లో వినతి పత్రం అందిస్తున్న ప్రజాప్రతినిధులు, ప్రజలు

పెనుమంట్ర: నత్తారామేశ్వరం గ్రామంలో విద్యుత్ సరఫరాలో హెచ్చుతగ్గుల కారణంగా గృహ పరికరాలు దెబ్బతిని ఆర్థికంగా నష్టపోతున్నామని బుధవారం పెనుమంట్ర సబ్‌స్టేషన్‌లో అధికారులకు వినియోగదారులు ఫిర్యాదు చేశారు. గ్రామంలో రెండు నెలల్లో మూడు సార్లు విద్యుత్ హై, లో ఓల్టేజ్ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నామని పేర్కొన్నారు. ఉన్నతాధికారులు స్పందించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని వారు కోరారు.

ముందస్తు గురు పూజోత్సవం



ఉపాధ్యాయులను సన్మానించిన తల్లిదండ్రులు

పాలకొల్లు సెంట్రల్: స్థానిక జీవీఎస్ వీఆర్‌పీ మున్సిపల్ మోడల్ ప్రైమరీ స్కూల్‌లో బుధవారం తల్లిదండ్రుల ఆధ్వర్యంలో ముందస్తు గురు పూజోత్సవం నిర్వహించారు. ముఖ్యఅతిథి ఎంఈఓ శర్మ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిలో ఉండే బాధ్యతలను వివరించారు. తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ కరణం పాపారావు ఆధ్వర్యంలో తల్లిదండ్రులు ప్రధానోపాధ్యాయుడు రాయపూడి భవాని ప్రసాద్, ఇతర ఉపాధ్యాయులను శాలువా, పూల మాలలు, పండ్లతో సత్కరించారు.

పట్టణ సుందరీకరణపై నిర్లక్ష్యం



రైల్వే స్టేషన్ రోడ్డులో సెంట్రల్ డివైడర్ల మధ్య కానరాని మొక్కలు

నరసాపురం: వనరులన్నీ అందుబాటులో ఉన్నా మున్సిపల్ అధికారులు నరసాపురం పట్టణ సుందరీకరణను గాలికి వదిలేరనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎక్కడబడితే అక్కడ రోడ్డు పక్కన పిచ్చి మొక్కలు, మట్టి దిబ్బలు దర్శనమిస్తున్నాయి. ముఖ్యంగా లాకులు నుంచి కొండాలమ్మ గుడి వరకు గోదావరి గట్టు వెంబడి, మత్స్యపురి వంతెన నుంచి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు పంట కాలువ వెంబడి గతంలో ప్లాట్‌పామ్ నిర్మించి రెయిలింగ్ ఏర్పాటు చేశారు. కొండాలమ్మ గుడి ప్రాంతంలో మార్బుల్స్ రెయిలింగ్ నిర్మించారు. వీటి నిర్వహణను అధికారులు పట్టించుకోకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. గోదావరి బండ్‌కు వెళ్లే మార్గంలో నిర్మించిన రోడ్డు నిరుపయోగంగా మారాయి. రైల్వే స్టేషన్ రోడ్డులో సెంట్రల్ డివైడర్ల పాతిన మొక్కలు కనుమరుగవుతున్నాయి. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు వీటి పరిస్థితిపై దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

కళాకారులను ప్రోత్సహించడానికే పోటీలు



మాట్లాడుతున్న హరిరామ జోగయ్య

పాలకొల్లు సెంట్రల్: సినీ రంగంలో రాణించాలని ఆసక్తి, నైపుణ్యం ఉన్న కళాకారులను గుర్తించి, పోత్సాహించాలన్నదే జాతీయ తెలుగు సారస్వత పరిషత్ ధ్యేయమని పరిషత్ ముఖ్యసలహాదారు, మాజీ మంత్రి చేగొండి వెంకట హరిరామ జోగయ్య అన్నారు. జాతీయ తెలుగు సారస్వత పరిషత్ సమావేశం బుధవారం ఆయన నివాసంలో జరిగింది. ఈ నెల 6న పరిషత్ ఆధ్వర్యంలో స్థానిక బైపాస్ రోడ్డులోని రామచంద్ర గార్డెన్స్‌లో నాలుగో అంతర్జాతీయ లఘు చలనచిత్ర పోటీలు నిర్వహిస్తామన్నారు. ఈ పోటీలకు 30 చిత్రాలు ప్రదర్శనకు రాగా, వాటిలో 12 చిత్రాలను ఎంపిక చేశామని జోగయ్య తెలిపారు. ప్రత్యేక జ్యూరీ ప్రదర్శనకు 6 చిత్రాలు వచ్చాయన్నారు. కార్యక్రమంలో పరిషత్ అధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్, కార్యనిర్వాహక అధ్యక్షులు కేశిరాజు రాంప్రసాద్, ప్రధాన కార్యదర్శి కేఎస్‌పీఎన్ వర్మ, ఉపాధ్యక్షులు గుడాల హరిబాబు పాల్గొన్నారు.

పాలకొల్లులో దంచి కొట్టిన వర్షం

పాలకొల్లు సెంట్రల్: పట్టణంలో బుధవారం మధ్యాహ్నం వరకు ఎండ, అంతలోనే ఆకాశం నీలం రంగుల్లో మేఘావృతమై వర్షం పడింది. దీంతో సుమారు గంట పాటు ప్రజలు ఎక్కడికి అక్కడే నిలిచిపోయారు. వ్యాపారాలు స్తంభించాయి. ప్రజలు ఇబ్బందులు పడ్డారు.

సబ్‌స్టేషన్ నిర్మాణం లేనట్టేనా?

- రుస్తుంబాదలో 10 ఎకరాల స్థల సేకరణ
- వైఎస్సార్‌సీపీ హయాంలోనే టెండర్లు
- రూ.133 కోట్ల ప్రాజెక్టుకు నేడు గ్రహణం



నరసాపురంలో ప్రస్తుతం ఉన్న విద్యుత్ సబ్‌స్టేషన్

నరసాపురం: నరసాపురంలో భారీ విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పూనుకుంది. టెండర్ దశకు చేరుకున్న ఈ ప్రాజెక్ట్ నిర్మాణాన్ని కూటమి ప్రభుత్వం పూర్తిగా అటకెక్కించింది. విద్యుత్ లోఓల్టేజ్ సమస్యలకు చెక్ పెడుతూ రూ.133 కోట్లుతో 10 ఎకరాల స్థలంలో 50 ఎంవీఏ సామర్థ్యం గల సబ్‌స్టేషన్ నిర్మించ తలపెట్టారు. ఈ మేరకు గత ప్రభుత్వం ట్రాన్స్‌కో ద్వారా జీఓ 2368ని 2021 సంవత్సరం ఫిబ్రవరిలో విడుదల చేసింది. వెంటనే టెండర్లు పిలిచి పనులు మొదలు పెట్టడానికి సన్నాహాలు చేసింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం మారడంతో పనులకు గ్రహణం పట్టింది.

తీరని లో ఓల్టేజ్ సమస్యలు

నరసాపురంలో ఇప్పటికే 132/11 కేవీ సబ్‌స్టేషన్ ఉంది. ఈ సబ్‌స్టేషన్‌లో గతంలో 50 ఎంవీఏ సామర్థ్యం గల ట్రాన్స్‌ఫార్మర్ ఉండేది. 2020లో ఆ ట్రాన్స్‌ఫార్మర్ సామర్థ్యాన్ని 80 ఎంవీఏకు పెంచారు. మళ్లీ అదనంగా దానికి అనుసంధానంగా మరో 50 ఎంవీఏ సామర్థ్యం ఉన్న కొత్త 220/132/11 కేవీ సబ్‌స్టేషన్‌ను అందుబాటులోకి తేవాలని నిర్ణయించారు. నరసాపురం, పాలకొల్లు, యలమంచిలి, మొగల్తూరు, పోడూరు మండలాలకు ప్రస్తుతం నరసాపురం సబ్‌స్టేషన్ నుంచే విద్యుత్ సరఫరా చేస్తున్నారు. ఇందులో నరసాపురం, పాలకొల్లు మున్సిపాలిటీలు ఉన్నాయి. నరసాపురం, పాలకొల్లు రూరల్ మండలాలు, యలమంచిలి, మొగల్తూరు, పోడూరు మండలాల్లో ఎంతో కాలంగా విద్యుత్ లోఓల్టేజ్ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యలకు చెక్ పెట్టడానికి భారీ విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మించాలని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో నిర్ణయించారు. వెంటనే రుస్తుంబాదలో 10 ఎకరాల స్థలాన్ని సేకరించారు. అయితే ఈ ప్రాజెక్ట్ ఫైల్‌ను ప్రస్తుత టీడీపీ కూటమి సర్కార్ పూర్తిగా పక్కన పెట్టడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ప్రమాదకరంగా వంతెన మార్గం



ప్రమాదకరంగా ఉన్న వంతెన మార్గం

నరసాపురం: నరసాపురంలోని రుస్తుంబాదలో మంగళగుంటపాలెంకు వెళ్లే వంతెన మార్గం ప్రమాదకరంగా మారింది. వంతెన ఎక్కే మార్గంలో అటూ ఇటూ కూడా రాళ్లు పైకిలేచి పోయాయి. రోడ్డు శిథిలమైంది. దీంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. సైకిళ్లపై వెళ్లే స్కూల్ విద్యార్థులు నిత్యం జారిపడుతున్నారు. ఎంతో కాలంగా ఈ వంతెన మార్గంవైపు రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని అధికారులను కోరుతున్నట్టు స్థానికులు తెలిపారు.

డ్రెయినేజీ నిర్మాణం పరిశీలన

పెనుగొండ: పెనుగొండ పంచాయతీ పరిధిలో చేపట్టిన డ్రెయినేజీ నిర్మాణాలను సర్పంచ్ నక్కా శ్యామలాసోనీ శాస్త్రి పరిశీలించారు. ప్రణాళిక బద్ధంగా డ్రయినేజీ నిర్మాణాలు చేపట్టామన్నారు. ఇవి పూర్తయితే సమస్య పరిష్కారమవుతుందని తెలిపారు. ఎంపీటీసీ బాలం కనకదుర్గ పాల్గొన్నారు.

నిత్యావసరాలు, మందులు వితరణ

పాలకొల్లు సెంట్రల్: స్థానిక 23వ వార్డు రామారావుపేటకు చెందిన అంబళ్ల లక్ష్మికి భర్త లేడు. చేతికి అంది వచ్చిన ఇద్దరు కొడుకులు అనారోగ్యం వల్ల మతి తప్పి ప్రవర్తిస్తున్నారు. ఆమెకు కుటుంబ జీవనం కష్టంగా మారడంతో పాలకొల్లు వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు తటవర్తి సుధాకరరావు క్లబ్ తరపున రూ.5 వేల మందులతో పాటు రూ.4 వేల విలువైన నిత్యావసర సరుకులను బుధవారం అందజేశారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి షేక్ పీర్ సాహెబ్, ఉపాధ్యక్షుడు మానెం బసవరాజు, కోశాధికారి పోతుల ఉమాశంకరరావు పాల్గొన్నారు.

లింగ నిర్ధారణ పరీక్షలు చట్టవిరుద్ధం



సదస్సులో మాట్లాడుతున్న సీడీపీఓ కృష్ణకుమారి

పెనుమంట్ర: ప్రధాన మంత్రి మాతృత్వ యోజన లబ్ధిదారుల నమోదు ప్రతి గ్రామంలో చేపట్టాలని ఐసీడీఎస్ సీడీపీఓ కృష్ణకుమారి అన్నారు. బుధవారం స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలలో అంగన్‌వాడీ కార్యకర్తలకు ప్రధాన మంత్రి మాతృత్వ వందన యోజన, గర్భస్థ లింగ నిర్ధారణ చట్టం, బాల సంజీవని యాప్‌ల వినియోగంపై అవగాహన కల్పించారు. 18 ఏళ్ల 7 నెలలు పూర్తయిన ప్రతి మహిళకు మాతృత్వ వందన యోజన లబ్ధిదారులుగా నమోదు చేయాలని గర్భం ధరించడాన్ని ముందుగాని, ధరించడం తరువాతగాని పుట్టబోయే బిడ్డ లింగ నిర్ధారణ పరీక్షలు నిరోధించాలని అన్నారు. లింగ నిర్ధారణ పరీక్షలు చట్టవిరుద్ధమని, అలా చేస్తే రూ.50 వేలు జరిమానా, ఏడాది జైలు శిక్ష ఉంటుందని ఎంపీడీఓ హెచ్చరించారు. వీటిపై ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన బాధ్యత అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆరోగ్యశాఖ సిబ్బందిపై ఉందని అన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు, వైద్య ఆరోగ్య సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు శిక్షణ

పెనుగొండ: ప్రధానమంత్రి మాతృ వందనం, లింగ నిర్ధారణ చట్టంపై పెనుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంగన్‌వాడీలకు బుధవారం శిక్షణ ఇచ్చారు. ఎంఎల్‌హెచ్‌పీలు కె.వాసుదేవి, వెంకటలక్ష్మిలు అవగాహన కల్పించారు. అనంతరం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బాల సంజీవిని, పోషణపై ఆన్‌లైన్ శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజరు జి.సుజాతం, ఎంపీ రూతుకుమారి పాల్గొన్నారు.

ఆ పరీక్షలు చట్ట విరుద్ధం

పాలకొల్లు సెంట్రల్: గర్భస్థ శిశు నిర్ధారణ పరీక్షలు చట్ట విరుద్ధమని ఆరోగ్య విస్తరణాధికారి గుడాల హరిబాబు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం అంగన్‌వాడీ సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ పరీక్షలు బిడ్డ ఎదుగుదల చూడడానికి మాత్రమే చేయించాలన్నారు. ఈ నెల 2 నుంచి 12 వరకు జరిగే పౌష్టికాహార మాసోత్సవాల్లో ప్రతి ఒక్కరికీ ఈ చట్టం గురించి అవగాహన కలిగించాలని సూచించారు. కార్యక్రమంలో సీడీపీఓ ఉమ సూపర్‌వైజర్లు వై సుధ, ఎస్ మంగ, పి సత్యవేణి కార్యకర్తలు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యంపై శ్రద్ధ వహించాలి



కనకాయలంకలో పర్యటించిన డీపీఓ రమణారెడ్డి

యలమంచిలి: వరద తీసిన వెంటనే పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని జిల్లా పంచాయతీ అధికారి ఎస్ రమణారెడ్డి ఆదేశించారు. వరద ముంపునకు గురయిన కనకాయలంక గ్రామంలో బుధవారం ఆయన పర్యటించారు. అంటువ్యాధులు ప్రబలకుండా ముంపు ప్రాంతంలో బ్లీచింగ్ చల్లించాలని, ప్రజలకు సూపర్ క్లోరినేషన్ చేసిన నీటిని సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. తడి పొడి చెత్తలను వేర్వేరుగా సేకరించి చెత్త సంపద కేంద్రాలకు తరలించాలన్నారు. కాచి చల్లార్చిన నీటిని తాగాలని, వేడిగా ఉన్న ఆహారాన్నే తినాలని ప్రజలకు సూచించారు. ఆయన వెంట డిప్యూటీ ఎంపీడీఓ జేడీవీ ప్రసాద్, గ్రామ కార్యదర్శి దూనబోయిన శ్రీనివాస్ ఉన్నారు.

కష్టపడే కార్యకర్తలకు గుర్తింపు



మేడపాడులో సమావేశమైన వైఎస్సార్‌సీపీ నాయకులు

యలమంచిలి: జగన్‌మోహన్‌రెడ్డి 2.0 ప్రభుత్వంలో కష్టపడి పని చేసే ప్రతి కార్యకర్తకూ గుర్తింపు ఉంటుందని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఉచ్చుల స్టాలిన్‌బాబు అన్నారు. మేడపాడు గ్రామంలో బుధవారం నిర్వహించిన వైఎస్సార్‌సీపీ గ్రామ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. వైఎస్సార్‌సీపీ తిరిగి అధికారంలోకి వచ్చేందుకు కార్యకర్తలు, నాయకులు సమన్వయంగా పనిచేయాలని సూచించారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ప్రజా సంక్షేమానికి పోరాటం చేయాలన్నారు. గ్రామ, మండల, అనుబంధ కమిటీలపై చర్చించారు. కార్యక్రమంలో మండల సర్పంచ్‌ల చాంబర్ అధ్యక్షుడు కవురు గోపి, పార్టీ సీనియర్ నాయకులు వినుకొండ రవి, గుర్రాల వెంకట్రావు, గంధం సత్యకీర్తి, అడబాల రామ్మోహనరావు, కుక్కల ఆంజనేయులు, కుక్కల సూరయ్య, కుక్కల బాల చంద్రన్, వర్ధనపు వెంకటేశ్వరరావు, ఉండ్రాజవరపు ఆంజనేయులు, సాక అనందరావు, కుక్కల సూరిబాబు, సరెళ్ల యేసురత్నం, ముద్దల వీరన్న, ఉండ్రాజవరపు గణపతి, ఆకుమర్తి శ్రీను, పెచ్చెట్టి సత్యనారాయణ, గుత్తుల ఆంజనేయులు, బాలం రాంమోహన్, గుడాల సురేష్, సిర్రా నాగరాజు, పెచ్చెట్టి రాంబాబు, వడ్డి వసంతం తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛంద సేవలకు అడ్డంకులు సరికాదు

ఎంపీపీ వెంకటనారాయణరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ వెంకట నారాయణరెడ్డి



సమావేశానికి హాజరైన ప్రజా ప్రతినిధులు

పెనుమంట్ర: స్వచ్ఛంద సేవలకు కూడా రాజకీయ అడ్డంకుల సృష్టించడం దురదృష్టకరమని ఎంపీపీ కర్రి వెంకట నారాయణ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం నిర్వహించిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి ఆయన అధ్యక్షత వహించి మాట్లాడారు. మూడేళ్ల క్రితం నుంచి తన తల్లిపేరున పెనుమంట్ర, ఆలమూరు ఆరోగ్య కేంద్రాల్లో ప్రతి నెలా గర్భిణులకు పౌష్టికాహారం ఉచితంగా పంపిణీ చేస్తున్నానని, ఎన్నికల అనంతరం పౌష్టికాహారం పంపిణీని నిలిపివేయడం సరికాదని అన్నారు. జుత్తిగ, మాముడూరు సర్పంచ్‌లు తమనంపూడి వీర్రెడ్డి, గూడూరి దేవేంద్రుడు మాట్లాడుతూ గ్రామాల్లో రేషన్ కార్డుల పంపిణీ సమాచారం తమకు తెలియజేయలేదని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య తగ్గిపోతుందని, మండలంలో వ్యవసాయ శాఖ అధికారులు అందుబాటులో ఉండటంలేదని, విద్యుత్ సమస్యలు పట్టిపీడిస్తున్నాయని, కుక్కల బెడద ఎక్కువగా ఉందని పలువురు ప్రజా ప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సత్యవరం గ్రామ పరిధిలో వేరే పంచాయతీకి కేటాయించిన శ్మశాన వాటికను డంపింగ్ యార్డుగా వినియోగిస్తుడడంతో తమ గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారి ఆ గ్రామ సర్పంచ్ తెలిపారు. పెనుమంట్ర, ఓడూరు గ్రామాల్లో పాఠశాలలను వేరు పాఠశాలల్లో విలీనం చేయడంపైనా గ్రామ సర్పంచ్‌లు ఆగ్రహం వ్యక్తం చేశారు. తహసీల్దార్ వై.రవికుమార్ మాట్లాడుతూ పంట కాలువలు, డ్రెయిన్‌లు ఆర్‌అండ్‌బీ రోడ్లు పంచాయతీ రాజ్ రోడ్లపై ఆక్రమణలు తొలగింపునకు స్థానిక అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. పేద, మధ్య తరగతి కుటుంబాల ఇంటిపన్ను పెంపు విషయంలో సరైన నిర్ణయం తీసుకోవాలని ఎంపీపీ వెంకట నారాయణరెడ్డి కోరారు. పంచాయతీరాజ్ భవన నిర్మాణాల పూర్తికి ఉన్నతాధికారులకు నివేదికలు పంపించామని పీఆర్‌జేఈ అశోక్ తెలిపారు. వివిధ శాఖల ద్వారా చేపట్టే అభివృద్ధి, సంక్షేమ పనులపై చర్చించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వాసంశెట్టి కిరణ్, ఈది అనిత, ఎంపీడీఓ కేఎస్ ప్రభాకరరావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

'అక్రమ దందాలతో దోచేస్తున్నారు'



కరుగోరుమిల్లి వైఎస్సార్‌సీపీ నూతన కమిటీ సభ్యులను అభినందిస్తున్న నాయకులు

పెనుగొండ: గ్రామాల్లో ఇసుక అక్రమ దందాలతో కూటమి నాయకులు ప్రజలను దోచేస్తున్నారని వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు ముత్యాల నాగేశ్వరరావు ఆరోపించారు. బుధవారం ఆచంట మండలం కరుగోరుమిల్లిలో వైఎస్సార్‌సీపీ గ్రామ కమిటీని ఎంపిక చేశారు. అధ్యక్షుడిగా ముత్యాల అమ్మన్నాయుడుని మండల కన్వీనరు జక్కంశెట్టి చంటి ప్రకటించారు. 20 మందితో గ్రామ కమిటీని నియమించామన్నారు. కరుగోరుమిల్లి, ఇతర గ్రామాల్లో ఖాళీ స్థలాల్లో ఇసుక గుట్టలతో నింపేపారని, అక్రమంగా నిలువ చేసిన ఇసుకను రూ.12 వేలు నుంచి రూ.15 వేలుకు అమ్మిసొమ్ము చేసుకుంటున్నారరని నాగేశ్వరరావు ఆరోపించారు. కూటమి వచ్చి ఏడాది కావస్తున్నా కొత్త పింఛన్ ఒక్కటి కూడా ఇవ్వలేదని తెలిపారు. ప్రభుత్వం నిధులతో నిర్మించిన బస్టాండుకు సొంత ఖర్చులతో నిర్మించినంత హడావుడిగా సర్పంచ్ పేర్లు వేయించుకోవడం విడ్డూరంగా ఉందని ఎద్దేవాచేశారు. కార్యక్రమంలో పార్టీ నేతలు సుంకర సీతారామ్, కోట వెంకటేశ్వరరావు, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పిల్లి రుద్ర ప్రసాద్, ఏనుములంక మాధవి, బోళ్ల బాబి, పిప్పరపల్లి సుబ్బారావు, అయిల సత్యనారాయణ, కొక్కిరి రాంబాబు, దాసిరెడ్డి గంగాధరరావు, పెచ్చెట్టి శ్రీనివాస్, గూడూరి ప్రసాద్, పాలసత్తి శ్రీను, ముత్యాల సర్వారాయుడు, కోళ్ల సత్యనారాయణ పాల్గొన్నారు.

ముంపు పొలాల్లో సస్యరక్షణ చర్యలు



కొత్త నవసపురంలో రైతులకు సూచనలిస్తున్న ఈఓ



పోడూరు మండలంలో డ్రోన్ వినియోగంపై అవగాహన

నరసాపురం రూరల్: పంట పొలాల్లో వరదనీటిని తీసిన వెంటనే సస్యరక్షణ చర్యలు చేపట్టాలని నరసాపురం మండల వ్యవసాయశాఖ అధికారి అడబాల జోషీల అన్నారు. కొత్తనవరసపురం, మాధవాయిపాలెం వ్యవసాయ క్షేత్రాల్లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. గోదావరి వరద, ఇటీవల కురిసిన అధిక వర్షాలకు నీట మునిగిన పొలాల్లో నీరు తీసిన వెంటనే 20 కేజీల యూరియా, 10 కేజీల పోటాష్ ఎరువులు వేసుకోవాలని సూచించారు. వరిసాగులో చేపట్టాల్సిన సస్యరక్షణ చర్యలను ఏఓ వివరించారు. ముఖ్యంగా పంట నమోదు, ఈకేవైసీ చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు విజయ హన్నా, రైతులు మల్లుల వెంకటేశ్వరరావు, చొప్పల ప్రేమ్ కుమార్, జుటా్ శ్రీనివాస్, ఇదా కపాదానం, సేంద్రియ వ్యవసాయ సిబ్బంది జ్యోతి, పెద్దింట్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో మేలు

పెనుగొండ: ప్రకృతి వ్యవసాయంతో ఇటు భూమికి, అటు రైతుకు ఎంతో మేలు జరుగుతుందని ప్రకృతి వ్యవసాయ విభాగం డివిజన్ ఇన్‌చార్జి ఈ ఈరన్న గౌడ్ అన్నారు. బుధవారం పోడూరు మండలం తూర్పుపాలెంలో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న 45 ఎకరాల రైతులకు డ్రోన్ వినియోగంపై అవగాహన కల్పించారు. బయోకల్చర్, కోడిగుడ్లు, నిమ్మరసం కలిపి చేలపై డ్రోన్‌తో స్ప్రేయింగ్ చేయించారు. దీంతో మొక్కలకు పూర్తిస్థాయిలో కషాయాలు అందుతాయన్నారు. తక్కువ ఖర్చుతో, తక్కువ సమయంలో ఎక్కువ విస్తీర్ణంలో డ్రోన్‌తో పిచికారీ చేయవచ్చునని వివరించారు. మొక్కల ఎదుగుదలతో పాటు, అన్ని రకాల క్రిమికీటకాలను నివారించవచ్చునని తెలిపారు. కార్యక్రమంలో మండల ఇన్‌చార్జి వెంకటేశ్వరరావు, ఐసీఆర్‌పీ ఝాన్సి, దుర్గాభవాని, సత్యకుమార్, కేతా అశ్విని, కడలి భవాని, సూర్యదుర్గ పాల్గొన్నారు.


నిలిచిన బియ్యం లారీలు

పాలకొల్లు సెంట్రల్: స్థానిక బ్రాడీపేట బైపాస్ రోడ్డులో దారి పొడవునా బియ్యం లోడు లారీలు నిలిచిపోయాయి. బుధవారం డ్రైవర్లను ప్రశ్నించగా బియ్యం లారీలు రైల్వే వ్యాగిన్‌కు దిగుమతి చేయడానికి వెళుతున్నామన్నారు. రైల్వే స్టేషన్ వద్ద గూడ్స్ షెడ్ ప్రాంతంలో మూడో ఫ్లాట్‌ఫారం వద్ద రోడ్డు నిర్మాణం పనులు చేస్తున్నారు. దీంతో లారీలు రోడ్డు చివరి వరకు వెళ్లే పరిస్థితి లేదు. ముందుగా ఓ 20 బోగీలను అందుబాటులో ఉంచారని అవి లోడింగ్ పూర్తయ్యిందని తెలిపారు. లోడైన వ్యాగన్లు కొద్దిగ ముందుకు తీసుకువెళ్లిన తరువాత మరో 20 వ్యాగిన్లు ట్రాక్‌పై ఏర్పాటుచేయాల్సి ఉందని అన్నారు. ఇంజన్ భీమవరం నుంచి రావాల్సి ఉందని ఆ ఇంజిన్ వచ్చి లోడైన బోగీలను ముందుకు జరిపితే మిగిలిన వ్యాగిన్లలో లోడింగ్ చేయడానికి వీలవుతుందని తెలిపారు. రైల్వే గేటు వద్ద లారీలు నిలబడితే ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతుందని, అందువల్ల బ్రాడీపేట బైపాస్ రోడ్డులోనే పార్క్ చేయాలని లోడింగ్ అధికారులు సూచించడంతో లారీలు ఇక్కడే పార్కింగ్ చేశామని డ్రైవర్లు వివరించారు. అడవిపాలెం గొడౌన్ నుంచి బియ్యం లోడింగ్ చేసుకువచ్చినట్టు చెప్పారు.

వైభవంగా గణపతి నవరాత్రులు



కంచికామాక్షీ ఆలయంలో గణపతికి గరికపూజ



లింగాల వీధి గణనాథుడు



పెనుగొండలో గణపతి నిమజ్జనోత్సవం

పెనుగొండ: గణపతి నవరాత్రులు పెనుగొండ, ఆచంట మండలాల్లో వైభవంగా నిర్వహిస్తున్నారు. బుధవారం ఉదయం నుంచి గణపతి ప్రతిమలకు అభిషేకాలు, అర్చనలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మండలంలోని పెనుగొండ, వడలి, సిద్ధాంతంల్లో నిమజ్జనాలు జోరుగా నిర్వహించారు. చెరుకువాడ, లింగాలవీధిల్లో గణనాథులకు దంపతులు పూజలు చేశారు. నిమజ్జనోత్సవాల్లో డీజే, తీన్‌మార్, బ్యాండ్‌మేళంలతో యువత హోరెత్తించారు. గ్రామోత్సవం అనంతరం పెనుగొండలో నర్సాపురం కాలువ, వడలి, సిద్ధాంతం గణనాథులను సిద్ధాంతం వశిష్టాగోదావరి కేదారీఘాట్‌లో నిమజ్జనం చేశారు.